**ఉత్తమ్ చంద్ సేఠ్ వాళ్ల అంతం చూస్తానని ప్రతిజ్ఞ చేశాడు. కడుపు మీద కొట్టి కాదు, మార్కెట్లో ఉప్పు బిగబట్టి!**

ఆ ప్రాంతానికి ఉత్తమ్ చందే ఏకైక వ్యాపారస్తుడు, ఋణదాత, శాసకుడు. అతని పూర్వీకులు కొన్ని తరాలకు ముందు ఈ ఝజర్ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. అక్కడి అడవుల్లో జీవించే ఆదివాసులు కోల్స్, ఒరన్స్ భవిష్యత్తులో ఎదురు తిరగగలరని ఉత్తమ్ చంద్ కలలో కూడా ఊహించుకోలేదు. కానీ ఊహించని పరిణామాలు త్వరితగతిన జరుగుతూ వచ్చాయి. కేంద్రంలో ప్రభుత్వం మారి పోవడంతో సహజంగా వచ్చే మార్పుల్లో భాగంగా ఆ అటవీప్రాంతంలో కూడా కొన్ని మార్పులు జరిగాయి.

ఝజర్ ఒక ఆదివాసుల గూడెం. అది పలమౌ అభయారణ్యాన్ని ఆనుకుని ఉంది. ఆదివాసులంతా ఆ అడవిలో తమ పశువుల్ని మేపుకునేవారు. అడవి నుండి వంట చెరకు తెచ్చుకునే వారు.

# ఉప్పు

మూలం: మహాశ్వేతా దేవి

తెలుగు: డా. దేవరాజు మహారాజు



ండిసెలు కప్పుకోవడానికీ, దళ్లు కట్టుకోవడానికి ఃకులూ, పొరకా తెచ్చుకునే వారు. తినడానికి ందలు, దుంపలు సరే సరి. వెదురు కర్రలు, ంత పండు మొదలైన వెన్నో దొంగతనం చేసే ారు. మాంసం కోసం పిట్టలు, పక్షులు, కుందేళ్ల ంటి అడవి జంతువుల్ని వేటాడే వారు. అటవీశాఖా ంకారులకు ఇవన్నీ తెలుసు. కానీ వాళ్లు చూసీ ూడనట్లే ఉండే వారు.

1831లో కోలె తిరుగుబాటు తర్వాత, ఉత్తమ్ ంద్ తాతముత్తాతలు ఆ ప్రాంతంలో వ్యాపారం ాగించి, ఆదివాసుల్ని అనూహ్యంగా దోచుకున్నారు. ఉత్తమ్ చంద్ గొప్పతన మేమంటే ఆదివాసుల భూము లన్నీ స్వాధీనం చేసుకుని, వారిని రోజువారీ కూలీలుగా మార్చాడు. వాళ్లకూ ఒకప్పుడు సొంత భూమి ఉండేదన్న విషయాన్ని కూడా మరిపించాడు. ఏళ్లకేళ్లు గడిచి పోయినా ఆదివాసు లంతా రోజూ మైళ్లకు మైళ్లు నడిచి, ఉత్తమ్ చంద్ ఉండే తహర్ గ్రామానికి వెళుతూనే ఉన్నారు. వెట్టిచాకిరి చేస్తూనే ఉన్నారు. తను పెట్టించే పిడికెడు మెతుకులు తిని, మన్ను తిన్న పాముల్లా పడి ఉంటూనే ఉన్నారు. వారికి వాస్తవాలు తెలియవు. చెప్పే వారు లేరు. వారి దగ్గర ప్రశ్నలు లేవు. జవాబులు లేవు. దగ్గరలో ఉన్న డాల్టన్ గంజ్ పట్టణానికి పోయి వకీళ్లను సంప్రదించాలన్న




ఆలోచన లేదు. మార్గాలున్నాయని చెప్పే మార్గదర్శకులు లేరు. ఆదివాసుల అభ్యున్నతికి సంబంధించిన ప్రభుత్వ శాఖ కూడా ఎక్కడో నగరంలోనే ఉంటుంది. అట్లాంటిది ఒకటి ఉందని కూడా ఈ అడవిలో జనానికి తెలియదు. బస్సులు, రైళ్లు చేరని ఓ చిన్న గూడెం ఆ అడవిలో ఉందని గాని, అక్కడ పదిహేడు కుటుంబాల వారు - సుమారు డెబ్భైయ్యారు మంది ఉన్నారని గానీ మూడు జనరల్ ఎలక్షన్లు జరిగినా శ్రీశ్రీశ్రీ ప్రభుత్వం వారికి తెలియనే తెలియదు. నాలుగో ఎలక్షన్ల నుండే ఆ పల్లెవాసులకు ఓటు హక్కు లభించింది. దాన్ని కూడా ఉత్తమ్ చంద్ తన స్వార్థానికే ఉపయోగించుకున్నాడు. "అన్నలారా! అక్కలారా!! మీరంతా ఎండలో నడిచివెళ్లి ఓ ట్లేం వేస్తారు? ఇదిగో ఒక్కొక్కరూ ఒక్కో రూపాయి తీసుకుని వెళ్లిపొండి. మీ కోసం నే నున్నాను కదా? మీ ఓట్ల సంగతి నేను చూసుకుంటాను" అని అనేవాడు. 1977 దాకా అదీ పరిస్థితి.

దగ్గరలో మరో గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బాల్ కిషన్ సింగ్ ఝుజర్ గ్రామ పరిస్థితిని అర్థం చేసుకున్నాడు. అతి కష్టం మీద ఆ గూడెం నుండి ముగ్గురు మగపిల్లల్ని తన పాఠశాలలో చేర్పించుకో గలిగాడు. దాంతో అక్కడి ఆదివాసులతో సత్సంబంధాలు నెలకొల్పుకున్నాడు. రాబోయే ఆరవ సాధారణ ఎన్నికల ప్రాముఖ్యం ఎంతటిదో వారికి క్రమక్రమంగా తెలియజేశాడు. బాల్ కిషన్ సింగ్ పంచాయితీ ఆఫీసు నుండి డబ్బు మంజూరు చేయించి, ఆ పల్లెలో ఓ మంచి నీటి బావి తవ్వించా డు.అప్పటి వరకు పల్లె పొలిమేరల్లో ప్రవహించే చిన్న నదే వారికి జీవనాధారంగా ఉండేది. ఎండ కాలంలో అది ఎండిపోతే దాహం తీరక నానా ఇబ్బందీ పడేవారు. ఇప్పు డా బాధ లేదు.

ఎన్నికల విషయంలో ఉత్తమ్ చంద్ ఎంతో చిరాకుపడ్డాడు. అనూహ్యంగా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఫలితంగా ఈఅధికారులు, శాఖలు అతలాకుతలం అయ్యాయి. ఆదివాసు లుండే ఈ ఝుజర్ గ్రామానికి రోడ్డు లేని విషయం ఎవరి దృష్టిలోనే పడింది. కొంతకాలానికి రోడ్డే పడింది. దాంతో ఆదివాసి యువకులు దగ్గర్లో ఉండే ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయి రాగలుగుతున్నారు. గూడెంలో పూర్తిముండా అనే వా డొకడున్నాడు. వా డుట్టి వదరుబోతు. అయితే నేం ఆ గూడెంలో అత నొక్కడే రాంచీ, డాల్టన్ గంజ్ మొట్టమొదటగా చూసొచ్చిన వాడు. కొంత కాలం ధన్‌బాద్‌లో కూలి పని కూడా చేసి, అదృష్టం కలిసిరాక గూడెం తిరిగొచ్చిన వాడు. అతను వీలు దొరికినప్పుడల్లా నాటుసారా తాగి ముడుచుకు పడుకుంటాడు. మంచి రోజు లనేవి రానే రావని యువకులకు పిరికిమందు నూరిపోస్తుంటాడు. కానీ ఒక సారి యువకులంతా కలిసి పూర్తిముండా సమక్షంలోనే సేట్ ఉత్తమ్ చంద్‌ను ఎదిరించారు. వెట్టిచాకిరి చేయించుకోవడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. తాము నివాస ముంటున్న గుడిసెలు, తమవి కాకుండా, తాము దున్నుతున్న భూమి తమది కాకుండా ఎలా అయింది అని నిలదీశారు. అదిగో అప్పుడే ఉత్తమ్‌చంద్ చల్లగా ఈ నిర్ణయం తీసుకున్నాడు. మార్కెట్లో వారికి ఉప్పు పుట్టకుండా చేస్తా నని ప్రతిజ్ఞ చేశాడు. చుట్టుపక్కల దుకాణాలన్నీ తనవే కాబట్టి అంతటా ఉప్పు అమ్మకం మానిపించాడు. "ఉప్పు లేని కూడా ఎలా తింటారో చూస్తాను?" అని సవాలు చేశాడు. తరతరాలుగా తమ దగ్గర గులాముల్లా పడి ఉన్న ఈ అలగా జనం తననే ఎదిరిస్తారా? అని లోలోపల మండిపడ్డాడు.

సమస్య చాలా తీవ్ర మైందని ఆదివాసి యువకులు మొదట గ్రహించలేదు. ఎక్కడా ఉప్పు దొరకనందు వల్ల కొంత మంది డాల్టన్ గంజ్ వెళ్లి అక్కడి అధికారులకు విషయం చెప్పారు. "మీ ప్రాంతంలోని షావుకార్లు ఉప్పు అమ్మదల్చుకోకపోతే మే మేం చేయగలం? ఈ విషయం మా పరిధిలోకి రాదు" అని వారు తమ నిస్సహాయతను వ్యక్తపరిచారు. ఇక బస్సు చార్జీలకు మిగుల్చుకున్న డబ్బులతో పది కిలోల ఉప్పు కొనుక్కుని, పద్దెనిమిది మైళ్లు నడిచి తమ గూడానికి చేరుకున్నారు యువకులు. ఇంటింటికీ ఉప్పు పంచారు. తినేదే ఆకులూ అలములు. అదీ ఉప్పు లేకుండా తినడం అసాధ్యం అని వారు గ్రహించారు. కానీ సేట్ ఉత్తమ్ చంద్ పన్నిన కుట్ర వారికి పూర్తిగా బోధపడనే లేదు.

ఓ సారి పూర్తిముండా తనకు పరిచయమున్న ఫారెస్ట్ కాంట్రాక్టరు దగ్గరికెళ్లి గూడెంలోని యువకులకు పని చూపించమని, కూలికి బదులు ఉప్పు ఇప్పించమని అభ్యర్థించాడు. "ఉప్పా?" అని ఆశ్చర్యపోయాడు కాంట్రాక్టరు. ధరలు ఇంతగా పెరిగినా ఇప్పటికీ చౌకగా దొరికేది ఉప్పొక్కటే. ఆ ఉప్పు కోసం వీరు ఎంతటి గొడ్డు చాకిరికైనా సిద్ధ మౌతున్నా రంటే ఈ ఆదివాసుల పరిస్థితి ఏమిటి? అని ఆలోచించాడు కాంట్రాక్టరు. ఉత్తమ్ చంద్‌నే ఎదిరించి అతని నుండి భూములు స్వాధీనం చేసుకుని, స్వయంగా సాగుచేసుకుంటున్న ఈ ఆదివాసుల్ని నమ్మకూడదు అని అనుకున్నాడు. పైగా విప్లవ సంఘాలతో వీరికి ఏ మేం సంబంధా లున్నాయో తెలియదు. అనవసరంగా వారికి పని చూపించి తను ఇరుకున పడడం మంచిది కాదు అనుకుని కాంట్రాక్టరు చేతు లెత్తేశాడు. ఇక గత్యంతరం లేక పూర్తిముండా మరో మార్గం చూశాడు. పండిన పంటంతా ఆ ప్రాంతపు మోతుబరి మహాజన్‌కు అప్పగించి, బదులుగా ఉప్పు తీసుకునే ఏర్పాటు చేశాడు. ఆ విధంగా ఎంతో విలువైన పంట అతి చౌకగా దొరికే ఉప్పు కోసం వస్తు మార్పిడి జరిగింది. అంతా అయిపొయ్యాక యువకులు విషయం గ్రహించారు. పూర్తిముండాను నుందలించారు. ఉత్తమ్ చంద్‌ను వదిలించుకుని అంత కంటే ప్రమాదకరమైన మహాజన్ వలలో చిక్కుకున్నామని విచారించారు. బానిసత్వం లోంచి బయట పడిందీ లేదు. కష్టపడి పండించుకున్నా పంటను అనుభవించిందీ లేదు. తను కిక మంచి రోజులు రావా? ఈ పరిస్థితి మారదా? అని ఆదివాసు లంతా వాపొయ్యారు. "దేవుడు మనల్ని ఆగ్రహించాడు. తరతరాలుగా సేటు మోచేతి నీళ్లు తాగి బతుకుతూ ఉన్నా. మనం ఈ రోజు ఆయననే కాదన్నాం. దాని ఫలితమే ఇది" అని కొందరు వృద్ధులు నీతులు వల్లించారు. తమ కులదైవమైన హరమ్‌దేవ్‌కు ప్రార్థనలు జరిపారు.




(తరువాయి 61వ పేజీలో)

(52వ పేజీ తరువాయి)

పూర్తిముండా ఓ రోజు తన రెండు కోడి పెట్టల్ని ఫారెస్ట్ గార్డుకిచ్చి బదులుగా తనకు ఉప్పు తెచ్చిపెట్ట మన్నాడు. ఫారెస్ట్ గార్డు మంచి అవకాశాన్ని వదులుకో దలుచుకోలేదు. రెండు కోళ్లకూ కలిపి ఎనిమిది రూపాయ లిస్తా నన్నాడు. సరే, ఎనిమిది రూపాయలకు ఎంత ఉప్పు వస్తుందో అంతే ఇప్పించ మన్నాడు పూర్తి. ఫారెస్ట్ గార్డ్ పదహారు కిలోల ఉప్పు మూట గట్టి ఇచ్చాడు.

"ఏమిటీ నల్లగా ఉందీ ఉప్పు?" అని అడిగాడు పూర్తి. ఫారెస్ట్ గార్డు నవ్వి, "ఇది ఏనుగులు, జింకలు తినే ఉప్పు. వాటికి నల్ల ఉప్పా, తెల్ల ఉప్పా అని భేదం ఉండదు" అని అన్నాడు.

"వాటికి ఉప్పు ఎక్కడ దొరుకుతుందీ?" అని అడిగాడు పూర్తి.

"అడవిలో కొన్ని చోట్లలో ఉప్పు స్థావరాల్ని జంతువులే పసిగడతాయి. కావాల్సినప్పుడు అక్కడికి వెళ్లి ఉప్పు నాకుతూ ఉంటాయి" అని చెప్పాడు ఫారెస్ట్ గార్డు.

పదహారు కిలోల ఉప్పు మూటని మోసుకుని గూడెం వెళుతూ పూర్తిముండా తీవ్రంగా ఆలోచించాడు. ఏనుగులు, జింకలు ఉప్పు నాకే స్థావరా లెక్కడో కనుక్కోవాలి. తమకు అడవిలో అసాధ్య మేమిటి? అని అనుకున్నాడు. ఆ ఆలోచనలతోనే కాబోలు పదహారు కిలోల ఉప్పు అతనికి పెద్ద భారంగా కూడా తోచలేదు. ఆ పూట మాంసం వండించుకుని కమ్మగా తిన్నాడు. 'తరి' (కల్లు) పీకల దాకా తాగాడు. అడివిలోకి చూస్తూ నది ఒడ్డున కూర్చున్నాడు. ఏనుగులు తెల్లవారు జామున గాని, సాయంత్రాలు గానీ బయటికి వస్తాయి. పగటి పూట అసలు కనబడవు. మరి ఉప్పు స్థావరాల్ని ఎలా కనుక్కోవడం? పూర్తికి అదొక సమస్య అయి కూర్చుంది.

ఝుజర్ గ్రామ యువకులు ఉప్పు సమస్యను పరిష్కరించుకోవడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఒక రోజు కొందరు ఒక మెడికల్ రిప్రజెన్‌టేటివ్‌ను కలుసుకుని "ఉప్పు లేని తిండి తింటే ఏమౌతుంది సారూ?" అని అడిగారు. ఆ రిప్రజెంటేటివ్ కొత్తగా ఉద్యోగంలో చేరిన వాడేమో, ఎదుటి వారి అవగాహనా సామర్థ్యాన్ని కూడా గణనకు తీసుకోకుండా ఎన్నో వైజ్ఞానిక విషయాలు ఏకరువు పెట్టాడు. "లవణాలు చాలా రకాలు. క్లోరైడ్, కార్బొనేట్, బైకార్బొనేట్, సల్ఫేట్ ఫాస్ఫేట్, పొటాషియం, కాల్షియం వంటి వన్నో ఉన్నాయి. లవణాలు దంతాలకు, ఎముకలకు కావలసిన అత్యవసరమైన బేసిక్ ఎలిమెంట్స్‌ను అందిస్తాయి. హార్మోన్లకు, ఎంజైములకు కూడా" అంటూ చాలా సేపు చెప్పాడు. ఆదివాసి యువకులకు ఒక్క ముక్కా అర్థం కాలేదు.

"ఊఁ, అర్థ మైందా?" అన్నాడు మెడికల్ రిప్ చివరగా.

"అయ్యా! అదంతా మా కెందు గ్గానీ, ఉప్పు తినకపోతే ఏమౌతుందో అది చెప్పండి!" అని అడిగారు యువకులు మళ్లీ.

'ఉప్పు లేకుండానా? ఎందుకు అలా తినడం?'

"మాకు దొరకడంలేదు కనుక!"

"ఏమిటీ ఉప్పు దొరకడం లేదా? కోతలు కోయకండి. జోకులు వేయడానికి నేనే దొరికానా మీకూ?' అని చిరాకుపడ్డాడు మెడికల్ రిప్. చివరకు ఎలాగో కుదురుకుని, చాలాసేపటికి ఆదివాసుల పరిస్థితిని కొంత అర్థం చేసుకున్నాడు. తనకు చేతనైన సహాయం చేస్తా నన్నాడు కూడా. మరునాడే సేఠ్ ఉత్తమ్ చంద్‌ను కలిసి మర్యాదగా అడిగాడు "మీ దుకాణాలలో ఉప్పు అమ్మకం ఎందుకు నిలిపేశా రండీ సేటు గారూ!" అని. అందుకు ఉత్తమ్ చంద్ లోలోన నవ్వుకున్నాడు. "లాభం లేదు. బోలెడంత నష్టం వస్తోందండీ. నష్టం భరిస్తూ ఎవడు మాత్రం వ్యాపారం చేస్తాడు చెప్పండి?" అన్నాడు. ఇక లాభం లేదనుకుని మెడికల్ రిప్ చివరకు తానే ఝుజర్ గూడెంలో కో-ఆపరేటివ్ స్టోర్స్ నడపా లనుకున్నాడు. అందులో ఉప్పు అమ్మించాలని ఆలోచించాడు. కానీ అతను మరోచోట సారా దుకాణపు గొడవల్లో పడి ఆదివాసుల ఉప్పు విషయమే మరిచి పోయాడు.

ఈ లోగా పూర్తి ఊరికే కూర్చోలేదు. అడవంతా గాలిస్తూనే ఉన్నాడు. ఓ రోజు ఓ చోట జింక భూమి నాకడాన్ని చూశాడు. మరో సారి కుందేలును వేటాడుతూ, చాలా దూరం నుండి అడవిలో ఏనుగులు ఉప్పు నాకుతూ ఉండడాన్ని గమనించాడు. 'అయితే ఇదన్న మాట ఉప్పు పొలం' అనుకున్నాడు. వెళుతూ వెళుతూ ఏనుగులు ఉప్పు రాళ్లను తడి తడి చేసి పొయ్యాయి. ఏనుగులు శరీరాల్ని ఈడుస్తూ నడిచినా, శాంతస్వభావంతో కనిపించినా అవి ఎంత ప్రమాదకరమైనవో పూర్తిముండాకు పూర్తిగా తెలుసు. అందుకే

## పరిచయం

1997 సంవత్సరానికి మెగాసెసె పురస్కారానికి ఎంపికైన ప్రముఖ బెంగాలీ రచయిత్రి మహాశ్వేతాదేవి, శ్రీమనీష్ ఘటక్ శ్రీమతి ధరిత్రీదేవి దంపతులకు 1926లో పుట్టారు. తండ్రి మనీష్ ఘటక్ మంచి రచయిత. అన్నా రిత్విక్ ఘటక్ భారతీయ సమాంతర సినిమాకు ఆద్యుడు. భర్త బిజన్ భట్టాచార్య నటుడు, గొప్ప నాటక ప్రయోక్త. చదివింది విశ్వభారతి, శాంతినికేతన్, కలకత్తా విశ్వవిద్యాలయాలలో - ఆంగ్ల సాహిత్యంతో ఎం.ఏ. పట్టా. ఇలాంటి నేపథ్యంలోంచి వచ్చిన మహాశ్వేతాదేవి రచయిత్రి కావడంలో ఆశ్చర్యం లేదు. 1979లో కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు, 1986లో పద్మశ్రీ పొందడంలో కూడా ఆశ్చర్యం లేదు. ఆశ్చర్యం కలిగించే విషయ మేమంటే యు.డి.సి.గా స్కూలు టీచరుగా, కళాశాల అధ్యాపకురాలుగా (1964-84) ఉద్యోగాలు చేస్తూనే ఆమె ముండాజాతి ఆదివాసుల్ని వెట్టిచాకిరి నుండి బంధవిముక్తుల్ని చేయడానికి సుమారు ముప్ఫయ్యేళ్లు అహరహం కృషి చేశారు. వారితో మమేకమై వారి జీవితపు లోతుల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. వారి జీవితేతివృత్తాలతో నవలలు, కథలు, నాటికలు రాశారు. ఆమె సాహిత్య సేవ ఎంత గొప్పదో సామాజిక సేవా అంతే గొప్పది!

ఈ 'ఉప్పు' అనే కథ ముండా జాతి ఆదివాసుల సమస్యపైనే ఆధారపడి ఉంది. జీవశాస్త్రప్రకారం ప్రకృతిలో ఒక ఆహార శృంఖలం కొనసాగుతూ ఉంది. దీనిలో ఎవరికి దొరకాల్సిన ఆహారం వారికి, దేనికి అందాల్సిన తిండి దానికి అందుతూ ఉండాలి. అదే ప్రకృతి ధర్మం. ఒక వేళ ఈ శృంఖలం దెబ్బ తింటే దాని చెడు ప్రభావాలు వేరే వాటిపై విపరీతంగా ఉంటాయి. ఈ కథలో ఈ అంశం చాలా స్పష్టంగా ఉంది. అశ్రద్ధ చేయబడుతూ, అలక్ష్యానికి గురవుతూ ఉన్న ఆదివాసులకు ఉప్పు వంటి కనీసావసరం కూడా దొరకడం లేదని బాహ్యంగా చెబుతూ, అంతర్గతంగా విచలితమవుతూ ఉన్న ప్రకృతిని, మానవ ప్రకృతిని రచయిత్రి ప్రతిభావంతంగా చిత్రీకరించారు. దోపిడిని శాస్త్రీయంగా విశ్లేషించారు.

కదలకుండా చిటారు కొమ్మన ఊపిరి బిగపట్టి కూర్చున్నాడు. ఏనుగుల గుంపు వెళ్లిపోయిన తర్వాత కిందికి దిగొచ్చి, రుమాలు గుడ్డలో ఉప్పు రాళ్లూ, మట్టిబెడ్డలు మూట గట్టుకుని ఇంటికెళ్లాడు. వాటిని నీళ్లలో వేసి ఉడకబెట్టాడు. "ఏమిటీ ఈ నీళ్ల లోంచి ఉప్పు వస్తుందా?" అని అడిగింది అతని భార్య. మరునాటి ఉదయం పూర్తి ఆ నీటిని ఒకటికి రెండుసార్లు వడబోసి రుచి చూశాడు. అది ఉప్పేనని నిర్ధారించుకున్న తర్వాత, ఊళ్లో అందరికీ చెప్పాడు. తన భర్త తెలివికి ఆశ్చర్య పోయింది పూర్తి భార్య. ఆ ఉప్పు ఎక్క డుందో చెప్పమని గూడెంలోని యువకు లంతా పూర్తి వెంట పడ్డారు.

గూడెం పెద్దకు విషయం తెలిసి అందరినీ హెచ్చరించాడు. లోగడ ఏనుగుల గుంపుతో జరిగిన చేదు అనుభవాల్ని గుర్తు చేసుకో మన్నాడు. ఎప్పుడో పొరపాటున ఒక ఆదివాసి యువకుడు గున్న ఏనుగుపై బాణం వేసి చంపినందు వల్ల, అడవిలోని ఏనుగులన్నీ ఏకమై గూడాన్ని ధ్వంసం చేసిన సంగతి జ్ఞాపకం చేశాడు. ఉప్పు కోసమని వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని మరీ మరీ చెప్పాడు. ముఖ్యంగా ఎకొయ్ ఏనుగు పగబడితే వదల వని అన్నాడు. "సరే జాగ్రత్తగానే వెళ్లొస్తాం!" అంటూ ఆదివాసి యువకులు పొలోమని ఉప్పు స్థావరాలకు ఎగబడ్డారు. ఆ విషయం అటవీ శాఖాధికారులకు తెలిసినా వారు దాన్ని ఒక ముఖ్యమైన విషయంగా పరిగణించ లేదు. కానీ ఏనుగులు దాన్ని ఒక ముఖ్యమైన విషయంగా పరిగణించాయి. తమ ఉప్పును ఎవరో దోచుకుపోతున్నారని అవి గ్రహించాయి. రాడార్ లాంటి తొండాలతో మానవుల దొంగతనాన్ని అవి పసిగట్టాయి.

అడవి అంతా ఉద్రిక్తమై పోయింది. ఫారెస్ట్ వర్కర్లు ఎకొయ్ ఏనుగుని చూసి హడలి పోతున్నారు. ఏనుగుల ఉప్పు స్థావరాల్ని కొల్లగొట్టడం వల్లనే అవి మనుషుల్ని అనుమానిస్తున్నాయి, అసహనంతో ఉన్నాయని వారు గ్రహించారు. అయితే వారు పై అధికారులకు ఆ విషయం తెలియజేయ లేదు. ఏనుగులు తినే ఉప్పు దొంగతన మయ్యిందంటే దానికి ప్రాముఖ్య మేముంటుంది? అయినా ఆదివాసులకు ఉప్పు దొరకడంలే దన్న విషయం, వారికి కూడా తెలుసు. ఫారెస్ట్ వర్కర్లు అయోమయంలో పడ్డారు. ఏనుగులూ అయోమయంలో పడ్డాయి.

అడవి నుండి తగినంత ఉప్పు దొరుకుతూ ఉండడంతో ఆదివాసుల కండరాలు గుండ్రంగా పెరగసాగాయి. వారి శరీరాల్లో రక్తప్రసరణ హాయిగా జరగసాగింది. మొదట మొదట అతి జాగ్రత్తగా ఏనుగుల గుంపును పరిశీలించే వారు. అవి తిని వెళ్లాక మాత్రమే, చీకటి పడుతుండగా ఉప్పు తవ్వుకొచ్చుకునేవారు. రాను రాను పరిస్థితి మారింది. ఏనుగులు రాక మునుపే పట్టపగలు వెళ్లి ఉప్పు తెచ్చుకునేవారు. స్వార్థం విషయంలో మనిషి బుద్ధి ఎన్నెన్ని వెర్రి తలలు వేయుగలదో ఎవరికి తెలియదూ? ఓ సారి ఎకొయ్ ఏనుగు వారి దొంగతనాన్ని కళ్లారా చూసింది. కానీ అది చూసిం దన్న విషయం వారు గమనించ లేదు. అడవిలో పలమౌ కోట ప్రాంతంలో ఎకొయ్ ఏనుగు ఘీంకరిస్తూ తిరుగుతోందని అటవీశాఖ వారికి సమాచారం అందింది. ఒకప్పుడు సర్వస్వతంత్రులైన పలమౌ రాజుల కోట ఉప్పుడు దట్టమైన బెట్లా అడవిలో శిథిలావస్థలో అడవి జంతువులకు ఆవాసంగా మారి పోయింది. ఎకొయ్ ఏనుగు వల్ల ఏ ఉపద్రవమైనా ముంచుకొస్తుందేమో నని అటవీ సిబ్బందంతా అప్రమత్తంగా ఉండసాగింది. ఎందు కంటే అలాంటప్పుడు అది పులి కన్నా ప్రమాదకరంగా ప్రవర్తిస్తుంది. పూర్తిముండా, అతని అనుచరులూ అటవీ శాఖ వారికి కనబడే వారు కాదు. 'ఉప్పు దొంగలు'గా పట్టుబడడం వారికి నామోషీ అనిపించి ఎక్కడ ఏ మాత్రం అలికిడి వినిపించినా అడవిలోకి పారిపోయి దాక్కునేవారు.

ఒక రోజు తెల్లని ఇసుక తిన్నెల మీద ఎకొయ్ ఏనుగు ఝుజర్ గ్రామం వైపు పరిశీలనగా చూస్తూ నిశ్చలంగా నిలబడింది. నీలాకాశం, మబ్బులు, నక్షత్రాలు, నేపథ్యంలో పలమౌ కోట శిథిలాలు ... ఆ ఏనుగు అట్లా అక్కడ ఉండడం చూసిన వారికి ఆశ్చర్యంగా తోచింది. భయమూ పుట్టింది.

కొన్ని రోజుల తార్వత ఒక రాత్రి ఎవరూ చూడకుండా ఎకొయ్ ఏనుగు తెల్లని ఇసుక తిన్నెలు దాటి, నదీజలాలు దాటి, ఝుజర్ గ్రామం వైపు దూసుకొచ్చింది. ఊరి బయట చేదబావి పక్కన ప్రతీకారం తీర్చుకుంటా నన్నట్లుగా తొండం ఎత్తి నిలబడింది. పొద్దున్నే గుడెసెల్లోంచి బయటికొచ్చిన జనమంతా ఏనుగు వీరావేశం చూసి హడలిపొయ్యారు. "ఎవరూ బాణం వేయకుండా ఉంటే బతికిపోతాం, భగవంతుడా!" అని పూర్తిముండా వెయ్యి దేవుళ్లకు మొక్కుకున్నాడు. ఎవరూ చడీ చప్పుడు చేయ లేదు. బెదిరించ లేదు. ఈటెలు, బల్లాలు విసర లేదు. కాస్తంత పొద్దెక్కుతూ ఉండగా ఏనుగు దానంతట అదే వెనుదిరిగి, నది దాటి అడవిలోకి వెళ్లిపోయింది. గూడెం ఊపిరి పీల్చుకుంది. తలుపు సందు ల్లోంచి చూస్తున్న జనం, మెల్లమెల్లగా తలుపులు తెరుచుకుని బయటి కొచ్చారు.


"జరగరానిది జరిగింది చూశారా! మీ రెవరో ఉప్పు రాళ్ల తవ్వకు రావడం ఎకొయ్ ఏనుగు పసిగట్టింది. అందుకే దొంగల్ని వెతుక్కుంటూ వచ్చింది. జాగ్రత్తగా మసలుకోమంటే విన్నారు కాదు!" అని గూడెం పెద్ద యువకులపై ఆగ్రహం ప్రకటించాడు.

యువకులు ఎగతాళిగా నవ్వారు - "అదేమన్నా కుందేలు పిల్లా, మాకు కనబడకుండా వచ్చి మమ్మల్ని పసిగట్టడానికీ?" అన్నారు.

"ఒరేయ్ మూర్ఖుల్లారా! మీకేం తెలుసురా ఏనుగుల గురించి? అది కావా లనుకుంటే చీమ నడిచొచ్చినట్టు, సీతాకోక చిలుక ఎగిరొచ్చినట్టూ రాగలదు. పిల్ల గాలిలా వచ్చి పిడుగులాగా మీ తల బద్దలు కొట్టగలదు!" అని మరింత రెచ్చిపోయాడు గూడెం పెద్ద. దాంతో కుర్రకారు వెనక్కి తగ్గారు. "అది సరే, ఇక ఇప్పుడు చేయాల్సిం దేమిటో చెప్పు!" అన్నారు మెల్లగా.

ఓ సారి అందరినీ కలయజూసి, "ఏమీ చెయ్యొద్దు! గడప దాటకుండా ఇళ్లల్లో ఉండండి చాలు. మనుషు లెవరూ కనబడకపోతే బహుశా దాని కోపం తగ్గిపోతుంది. ఇక జన్మలో ఏనుగుల ఉప్పు స్థావరాలకు వెళ్లకండి. మన గూడెం సురక్షితంగా ఉండా లంటే అంత కన్నా గత్యంతరం లేదు" అన్నాడు గూడెం పెద్ద.

కొన్ని వారాలు గడిచాయి. పూర్తికి ఫారెస్ట్



గార్డ్ కనబడితే పరిగెత్తుకుని వెళ్లాడు. ఎకొాయ్ ఏనుగు తమ గూడానికి వచ్చి వెళ్లిన విషయం చెప్పాడు. ఆ విషయం తమకు తెలుసునని, అది ఆ రోజు ఏం చేస్తుందో, ఎలా ప్రవర్తిస్తుందో నని అటవీశాఖ సిబ్బందంతా గజగజ వణికి పోయిందనీ చెప్పాడు ఫారెస్ట్ గార్డు. చివరగా ఇంకో మాట కూడా అన్నాడు-"కానీ, ఈమధ్య ఆ ఏనుగు ఎక్కడా కనబడడం లేదురా. మరోచోటికి వెళ్లి పోయిందేమో" అని. దాంతో పూర్తికి మళ్లీ ఏదో ఆశ పుట్టింది.

అటవీశాఖ వారు సామాన్యంగా నది ఒడ్డున గానీ, అక్కడి కమల్ దాహ సరస్సు ఒడ్డున గానీ జంతువుల కాలి ముద్రల్ని గమనిస్తూ వా టి రాకపోకల్ని అంచనా వేస్తూంటారు. జంతువులు ఎక్కడ తిరిగినా దాహం తీర్చుకోవడానికి మాత్రం అక్కడికి రాక తప్పదు అని వారి ఉద్దేశం. కాని, ఎకొాయ్ ఏనుగు ఈమధ్య నదిలోకి దిగకుండానే ఎవరికీ కనబడకుండా చెట్ల చాటునుండే నీరు లాగేసుకో సాగింది. తన ఉప్పు స్థావరం జాగ్రత్తగా చూసుకోసాగింది. మనిషి ఎంతటి తెలివి గల వాడైనా, వా డంతటి బుద్ధిహీనుడు మరొకడు ఉండడని దానికి తెలుసు కాబోలు. అది మనుషుల కోసం కాపు కాస్తూనే ఉంది. నిశ్శబ్దయుద్ధం ప్రకటిస్తూనే ఉంది.

ఏనుగు కనబడడం లేదని సమాచారం అందింది గనక, పూర్తిముండా మరో ఇద్దరిని వెంటేసుకుని ఉప్పురాళ్ల తవ్వకు రావడానికి బయలుదేరాడు. అదీ గాక దాని కళ్లు గప్పి ఉప్పు తేవడంలోనే మగతనం ఉంది. అటవీశాఖ సిబ్బందికి కనబడకుండా అడవిలో జొరబడడంలోనే గొప్పతనం ఉంది అని అందరితో చెప్పాడు. నిజానికి అంతకు ముందు నుండే సేట్ ఉత్తమ్ చంద్ మార్కెట్లోకి ఉప్పు విడుదల చేశాడు. జరింగిం దేదో జరిగింది అనుకున్నాడో, లేక మరేదైనా ఒత్తిడి వచ్చిందో తెలియదు. మార్కెట్లో ఉప్పు దొరుకుతూందన్న విషయం పూర్తికి గానీ, అతని సహచరులకు గానీ తెలిసిందో, లేదో తెలియదు. తెలిసినా సాహసకృత్యాలకు అలవాటుపడి ఇంట్లో కూర్చోలేక అడవికి బయలుదేరారో ఏమో తెలియదు. ఏమైనా "జాగ్రత్తగానే వెళ్లొస్తాం" అని భార్యలకు నచ్చచెబుతూ సంచులు భుజాన వేసుకుని అడవికి బయలుదేరారు.

పూర్తి తన అనుచరులతో ఉప్పు రాళ్ల ప్రదేశానికి చేరగానే ఎత్తైన చెట్టు మీదికి ఎక్కాడు. ఎకోయ్ ఏనుగు ఉప్పు నాకి తిరిగి వెళ్లడం గమనించాడు. ఆ తర్వాత గబగబా సహచరులతో సహా కిందికి దిగి పనిలో నిమగ్నమై పొయ్యాడు. ఏనుగు మనుషుల అలికిడి పసిగట్టింది. శత్రువుపై యుద్ధం ప్రకటించినప్పుడు అది చీమలాగా, విశ్శబ్దంగా నడవగలదు. కాళ్ల కింద ఎండుటాకులు నలిగిన చప్పుడు కూడా రానివ్వదు. ఆదివాసులు వెనుతిరిగి ఏనుగును చూసేనరికే సమయం మించి పోయింది. అది నిశ్శబ్ద మేఘంలా విరుచు కుపడింది. పూర్తి ముండా మీదా, అతని ఇద్దరు సహచరుల మీదా కొండ విరిగి పడ్డట్టుగా పడింది. కసి కొద్దీ కాళ్లతో తొక్కింది. ఆదివాసుల ఆర్తనాదాలు అడవిలో ప్రతిధ్వనించాయి. దూరంలో ఉన్నా ఏనుగుల గుంపువిషయం గ్రహించింది జింకలు బెదిరిపోయాయి. పక్షులు చెదిరిపోయాయి. అడవి అల్లకల్లోల మైంది. ఎకొాయ్ ఏనుగు ప్రతీకారం తీర్చుకున్న సంతోషంతో తన గుంపు వైపు పరుగెత్తింది. ముగ్గురు ఆదివాసుల ఆర్తనాదాలు ఆగిపొయ్యాయి. అంతా నిశ్శబ్దమై పోయింది.

ఆదివాసులు అడవిలో ఎలా చచ్చా రన్నది పోలీస్ ఇన్స్పెక్టర్‌కు మొదట ఎంతకూ బోధపడ లేదు. విచారణ జరిపిన పిమ్మట వాళ్లు ఉప్పు కోసం వెళ్లి ఏనుగు తొక్కితే చచ్చారని నిర్ధారణ అయింది. ఆదివాసుల ప్రవర్తన ఉన్నతాధికారులకు చిత్రంగా తోచింది. 'ఉప్పు దొంగతనం చెయ్యడమా? దేశంలో ఇంత దౌర్భాగ్య ముందా?' అని అనుకున్నారు. మొత్తానికి మొత్తంగా నాగరిక సమాజమే ఆశ్చర్యంలో మునిగింది. నమ్మలేక పోయింది. బహుశా తాగి, ఒళ్లు తెలియని మైకంలో ఉప్పు దొంగిలించడానికి వెళ్లి ఉంటారని ఇన్స్పెక్టర్ ఊహించాడు. ఉప్పు. ఉప్పంటే ఎంత దాని విలువ? అలాంటి దాని కోసం ఇంతగా దిగజారా రంటే తప్పకుండా ఆదివాసులు ఒళ్లు బలిసి చేసిన పనే ఇది. పాపం శాకాహారులు కదా ఏనుగులు? వాటికి ఉప్పు తప్పక అవసరం. వాటి నోళ్లు కొట్టి ఈ మనుషులు ఇంత పని చేస్తారా? వన్యప్రాణుల నోటి ముద్ద లాగేసుకుంటారా? ఎంత నీచం? వన్యప్రాణి పరిరక్షణకు మానవులే అవరోధ మవుతున్నారే, ఏం చేయడం? అని ఉన్నతాధికారులు తపన పడ్డారు.

ఎకొాయ్ ఏనుగు 'మానవ హంతకి'గా గుర్తించబడింది. దాన్ని అలాగే వదిలేస్తే ముందు ముందు ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. అధికారులు వెంటే దాన్ని అధికారికంగా షూట్ చేయించారు. ఆ వార్త దినపత్రికల్లో చిన్న బాక్స్ ఐటమ్ అయింది. అడవిలో ఎకొాయ్ ఏనుగును చంపించారని తెలిసి ఝుజర్ గూడానికి గూడెం కదిలి వెళ్లింది - ఏనుగును చూడడానికి! గూడె పెద్ద ఆ ఘోరం చూడలేక పోయాడు. ఏనుగు మనుషులను చంపింది. మనుషులు ఏనుగును చంపారు. కానీ అసలు సమస్యను ఎక్కడో గాలికి వదిలేసినట్లు అనిపించిం దతనికి. ఉప్పు అతి సామాన్యమైన సరుకు. అదే కనక దొరికితే ముగ్గురి మనుషుల ప్రాణాలు, ఒక ఏనుగు ప్రాణం అన్యాయంగా బలి కాకుండా ఉండేవి. దీని కంతా కారణం తప్పకుండా ఇతరులే. ఆ ఇతరులు ఎవరూ? అసలైన దోషులు ఎవరు? కావాలనే ఉప్పు అమ్మడం మానేసిన ఉత్తమ్ చందా? నిజాల్ని పట్టించుకోని అధికార యంత్రాంగమా? లోపభూయిష్ఠమైన ఈ సమాజ వ్యవస్థా? దోషం దేనిలో ఉంది? కారకులు ఎవరు? గూడెం పెద్ద లోలోన కుమిలిపోయాడు. గొంతు విప్పి వాదించలేని అశక్తుడూ, నిర్బలుడూ అతను!

"ఛీ! ఛీ! ఇంత కన్నా దారుణం మరొకటి లేదు" అని మాత్రం గొణుక్కుని, తన వారి నందరినీ వెంటేసుకుని తన గూడానికి తిరుగు ప్రయాణమయ్యాడు గూడెం పెద్ద. దారిలో నది దాటుతూ తెల్లని ఇసుక తిన్నెల మీద నడుస్తున్నప్పుడు అతని కనులు చెమ్మగిల్లాయి. దారి పొడవునా తల విదిలిస్తూ, గొణుక్కుంటూ తమ నిస్సహాయతను, అశక్తతను నెమరు వేసుకున్నాడు. అసలు తమ జీవన్మరణాలకు మూల కారణం ఇంత 'ఉప్పు' అన్న విషయం ఈ సభ్య సమాజం గుర్తించదే? అవహేళన చేస్తుందే తప్ప ఆలోచించదే? అని మథనపడ్డాడు. అతని వలెనే అతని సహచరులంతా మథనపడ్డారు. అందుకే ఎవ్వరూ వెనక్కి కూడా తిరిగి చూడకుండా వడి వడిగా తమ గూడెం వైపు సాగిపోయారు. అడవిలో అభద్రత, నాగరిక సమాజంలో అభద్రత, అన్ని వైపుల నుండీ అభద్రత తరుముతున్నట్టు వారు తమ గూడానికి చేరుకున్నారు. పూర్తిముండా చావు అనుక్షణం గుర్తుకు వస్తుండగా ఈ ప్రపంచంలో తమ అస్తిత్వ మేమిటి? తమ వంటి అదివాసుల జీవితాలకు అర్థ మేమిటి? అని వారు తమలో తాము ప్రశ్నించుకోసాగారు. సంక్షిప్తరూపం

Ⓟ

## జోక్

ఓ వ్యాపారవేత్తను దర్శించడానికి ఇన్స్యూరెన్స్ ఏజెంటు వచ్చాడు. ఇక మీరు వెళ్లవచ్చునని సూచన ప్రాయంగా అనేకసార్లు చెప్పాడు ఆ వ్యాపారవేత్త. మూతి విరుపులకు, ముక్కు విరుపులకు ప్రయోజనం లేక పోయింది. ఆయన ప్రాణం విసిగిపోయి ఏజెంటును మెట్లమీంచి తోసేశాడు.

ఆ ఏజెంటు కిందపడి, పైకిలేచి ఒళ్లు దులుపుకొని మెట్లపైన ఉన్న వ్యాపారవేత్తను చూసి "వేళాకోళాలు బాగానే ఉన్నాయి. ఇంతకీ ఇన్స్యూరెన్స్ పాలసీ మాట ఏంచేశారు?"